APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 97 ఆదివారం అక్టోబర్ 15 - 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## పార్వతీ కుండ్, జగేశ్వర్ ఆలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలి

### - సోషల్ మీడియాలో ఫొటోలు షేర్‌చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్13

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల క్రితం ఉత్తరాఖండ్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అక్కడి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పితోర్‌గఢ్‌లోని పవిత్ర పార్వతీ కుండ్‌లో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. తలపాగాతో పాటు స్థానిక సంప్రదాయ దుస్తులు ధరించి మోడీ ఈ పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఢమరుకం, శంఖానాదాలతో శివుడిని ప్రార్థించారు. అనంతరం జోలింగ్‌కాంగ్‌లోని పార్వతి కుండ్ ఒడ్డున ఉన్న శివ-పార్వతీ ఆలయంలో కూడా ప్రధాని మోడీ పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కైలాస శిఖరం ముందు కాసేపు కూర్చుని ధ్యానం చేశారు. ఆపై అక్కడి జగదేశ్వర్ ధామ్, సరిహద్దున ఉన్న గుంజీ గ్రామాన్ని కూడా సందర్శించారు. భారత్-చైనా సరిహద్దులోని పితోర్‌గఢ్‌కు వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోడీయే కావడం విశేషం. ఈ సందర్భంగా గుంజీ గ్రామస్తులతోనూ సమావేశమయ్యారు ప్రధాని. అక్కడి గ్రామస్తులు తయారు చేస్తున్న స్థానిక ఉత్పత్తులను పరిశీలించి ప్రశంసలు కురిపించారు. అనంతరం తన పర్యటన వివరాలను ట్విట్టర్ వేదికగా అందరితో పంచుకున్నారు. 'ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లోని పవిత్ర పార్వతి కుండ్‌లో దర్శనంతో నేనెంతో సంతోషించాడు. ఇక్కడ పూజలు నిర్వహించి నేనెంతో పొంగిపోయాను. ఇక్కడ జరిగిన ఆది కైలాస దర్శనంతో నా మనసు కూడా ఎంతో సంతోషించింది. ప్రకృతి ఒడిలో నెలకొని ఉన్న ఆధ్యాత్మికత, సంస్కృతికి సంబంధించిన ఈ ప్రదేశం నుంచి మన దేశంలోని కుటుంబ సభ్యులందరూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తాజాగా ఉత్తరాఖండ్ పర్యటనకు సంబంధించిన ఫొటోలను ట్విట్టర్‌లో షేర్ చేశాడు ప్రధాని మోడీ. 'ఉత్తరాఖండ్‌లో మీరు తప్పక సందర్శించాల్సిన ప్రదేశం ఏమిటని ఎవరైనా అడిగితే.. కుమావోన్ ప్రాంతంలోని పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాల పేర్లను చెబుతాను. వీటిని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలి. ఇక్కడి ప్రకృతి సౌందర్యం, దైవత్వం మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తాయి. నిజం చెప్పాలంటే.. ఉత్తరాఖండ్‌లో సందర్శించదగిన ప్రదేశాలు చాలు ఉన్నాయి. పర్యాటకులు కూడా అధికంగా ఇక్కడికి వస్తుంటారు. నేను కూడా చాలా సార్లు ఈ రాష్ట్రాన్ని సందర్శించాను. కేదార్‌నాథ్, బద్రీనాథ్ వంటి పవిత్ర స్థలాలకు వెళ్లాను. ఈ ప్రదేశాలు నాకెంతో మధురానుభూతిని మిగిల్చాయి. అయితే పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాలకు సందర్శించుకోవడం మాత్రం నా జీవితంలో మర్చిపోలేను' అని రాసుకొచ్చారు మోడీ.

## చంద్రబాబుకు జైల్లో ఏసి ఏర్పాటుకు కోర్టు అనుమతి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 14: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ఏసీబీ కోర్టులో ఊర లభించింది. చంద్రబాబు ఉంటున్న బ్యారక్ లో తక్షణమే ఏసీ ఏర్పాటు చేయాలని ఏసీబీ కోర్టు న్యాయస్థానం జైళ్ళ శాఖను ఆదేశించింది. చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా జైలులో ఏసీ ఏర్పాటు చేయాలంటూ ఆయన తరపు న్యాయవాదులు శనివారం ఏసీబీ కోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం వైద్యుల సూచనలు తక్షణమే అమలు చేయాలని ఆదేశించింది. ఆన్‌లైన్ ద్వారా విచారణ చేశారు న్యాయమూర్తి. చంద్రబాబు తరపున సిద్ధార్థ్ లూథ్రా, గింజుపల్లి సుబ్బారావు ..సీఐడీ తరపున వివేకానంద వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి .. చంద్రబాబుకు టవర్ ఏసీ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.





## సీఎం జగన్‌కు సవాల్ విసిరిన పురందరేశ్వరి.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 14:

ఆంధ్ర ప్రదేశ్ లో మద్యం తయారీ కంపెనీల యజమానుల పేర్లు బయటపెట్టాలని ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి ప్రశ్నించారు.?ఇవాళ సాయంత్రానికల్లా కంపెనీ యజమానుల పేర్లు బయట పెట్టాలని వైఎస్ జగన్ ప్రభుత్వానికి ఆమె సవాల్ విసిరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో విక్రయిస్తున్న మద్యం తయారీ కంపెనీల యజమానుల పేర్లను ప్రజాక్షేత్రంలో పెట్టగలరా..? అని సవాల్ విసిరారు. ఇవాళ సాయంత్రానికల్లా దమ్ము, ధైర్యం ఉంటే కంపెనీల యజమానుల పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల జైలుశిక్ష విధించాలని ఆనాడు జగన్ చెప్పిన మాటలు ఇప్పుడు ఏమాయ్యాయని ఆమె నిలదీశారు.

## జైళ్ళ శాఖ డిఐజి పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 14:.

ములక ద్వారా రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును కలిసిన లోకేష్ ఆ తర్వాత అక్కడే ఉన్న డిఐజి రవికిరణ్ కలిశారు. చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్‌తో నారా లోకేష్ మాట్లాడారు. చంద్రబాబుతో ములాఖత్ తర్వాత అక్కడే ఉన్న డీఐజీని లోకేష్ కలిశారు. ప్రభుత్వ వైద్యుల నివేదిక చూపించి చంద్రబాబు అనారోగ్యంపై డీఐజీ రవికిరణ్‌ను ప్రశ్నించారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని నివేదికలో ఉందన్న లోకేష్‌ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఎందుకు ఇస్తున్నారని అడిగారు. చంద్రబాబుకు సౌకర్యాలపై వైద్యుల సూచన ఎందుకు అమలు చేయట్లేదని లోకేష్ తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు. మాజీ సీఎం విషయంలో ఇంత దారుణంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. డీహైడ్రేషన్‌కు గురైన చంద్రబాబును చల్లని వాతావరణంలో ఉంచాలన్న వైద్యుల సూచనలను ఎందుకు పెట్టించుకోలేదని ప్రశ్నించారు. వైద్యుల సూచనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని లోకేష్ ప్రశ్నించారు. వైద్య బృందం ఇచ్చిన నివేదికలు తొక్కిపెట్టారని డీఐజీ వద్ద నారా లోకేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. నారా లోకేష్



ప్రశ్నలకు సమాధానం ఇవ్వని డీఐజీ రవికిరణ్.. ములాఖత్ సమయం ముగిసిందని, వెళ్లిపోవాలని లోకేష్‌కు సూచించినట్లు తెలిసింది.

## నిశ్శబ్దంగా మారిన ఆంధ్ర రాజకీయం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 14: ఒక నెల రోజుల క్రితం వరకు ఆంధ్రప్రదేశ్ కి ఎన్నికలు రోజుల వ్యవధిలోకి వచ్చాయా? అన్నంత హడావుడి నడిచింది. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం రాష్ట్రవ్యాప్తంగా అధికార పక్ష వైఫల్యాలపై భారీ బహిరంగ సభలతో విరుచుకుపడుతుంటే మరో ప్రతిపక్షం జనసేన తన వారహి యాత్రలతో ప్రభుత్వ విధానాలపై ఎదురుదాడి చేసేది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండు పార్టీలు ప్రభుత్వ వ్యతిరేకతను పీక్ స్టేజ్ కి తీసుకెళ్లడానికి తమ తమ ప్రయత్నాలను ముమ్మరంగా చేసేవి. ఒకవైపు నారా లోకేష్ యువగళం పాదయాత్ర, మరోవైపు చంద్రబాబు రోడ్ షోలు, ఇంకోవైపు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలతో ప్రభుత్వం పై ముప్పేట దాడి చేస్తూ అధికార పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేసినంత పని చేశాయి. ఎన్నికలకు సంవత్సరం ముందే రాజకీయ వేడిని పీక్ స్టేజికి తీసుకెళ్లే ప్రయత్నాలు ఈ పార్టీలు చేశాయి. కానీ ఎప్పుడైతే చంద్రబాబు అరెస్టు జరిగిందో ఒకసారి గా సీన్ మారిపోయింది. ముఖ్యంగా తెలుగుదేశం అనే పార్టీని ఒక కార్పొరేట్ కంపెనీలా మార్చి తాను సీఈఓ తరహా రాజకీయాలు చేసిన చంద్రబాబు తన తర్వాత స్థాయి నాయకుడిని పార్టీలో లేకుండా చేసుకోవడమే ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న పరిస్థితికి ప్రధాన కారణంగా చాలా మంది భావిస్తున్నారు. యనమల రామకృష్ణుడు, అచ్చెనాయుడు , సోమిరెడ్డి లాంటి సీనియర్లు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పార్టీపై పట్టు చూపించగల ఒక నాయకుడు కూడా కనుచూపు మేరలో కనిపించడం లేదు . చంద్రబాబు లేకపోతే తెలుగుదేశం పార్టీ ఏ మేరకు రాజకీయాలు చేయగలదో ఈ అరెస్టు తెలుగు ప్రజలకు చూపించిందనే చెప్పాలి. చంద్రబాబు అరెస్టు తరువాత జనసేన హడావుడి కూడా చాలా వరకు తగ్గింది. ముఖ్యంగా అధికార పార్టీ దూకుడు ఒకరకంగా ప్రతిపక్షాలకు భయానక వాతావరణాన్ని తీసుకొచ్చిందని చెప్పాలి. టెక్నికల్ కారణాలను చూపించి కూడా అరెస్టు చేయడానికి అధికార పార్టీ తెగించడం, శాంతి బద్రత ల కారణాలతో వరుస పెట్టి నోటీసులు ఇవ్వడం , కోర్టులలో ఇబ్బంధులు ఏర్పడడం వంటి కారణాలతో ఇప్పుడు కొంత ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ప్రతిపక్షాలకొచ్చింది. దాంతో ఎన్నికల వరకు కాస్త సంయమనం పాటించే ఉద్దేశం లోనే ప్రతిపక్ష పార్టీలు ఉన్నట్లుగా తెలుస్తుంది . దాంతో ఎన్నికల ముందు జరగాల్సిన హడావుడి పూర్తిస్థాయిలో మందగించడంతో ఎన్నికలు ముందు విచిత్రమైన రాజకీయ వాతావరణం ఆంధ్రప్రదేశ్లో ఆవరించి ఉంది పోరుగున ఉన్న తెలంగాణ లో రాజకీయ పార్టీల గేర్ మార్చి రాజకీయాలను పరుగులు పెట్టిస్తుంటే మరోపక్క ఆంధ్ర లో మాత్రం ఎన్నికల ప్రచారం పడకేసింది అని చెప్పవచ్చు.

## వారి తీరు చూస్తుంటే చీదరేస్తోంది..



: నేటి రాజకీయాలు చూస్తుంటే చీదరేస్తోందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన ఆయన దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాలు జుగుప్సాకరంగా ఉన్నాయని మండిపడ్డారు. కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూసి సిగ్గుపడాల్సి వస్తోందన్నారు. అందుకే ఓటు వేసి మంచి వ్యక్తుల్ని మాత్రమే ఎన్నుకోవాలని ప్రజలకు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. 'నీతి, నిజాయతీ పరులు రాజకీయాల్లో ఉంటే దేశం బాగుంటుంది. ప్రస్తుత రాజకీయాల్లో విలువలు తగ్గాయి. నాయకుల మాట తీరు బాగుండటం లేదు. తప్పుడు భాష మాట్లాడే నాయకులను ఎన్నికల్లో ఓడించాలి. నాయకులకు కులం, మతం, నేర మనస్తత్వం, డబ్బు ఎక్కువకావటం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. చట్ట సభల్లో వ్యక్తిగత దూషణలు చేయకూడదు. నాయకులు స్థాయికి తగట్లు మాట్లాడాలి. విద్యావేత్తలు రాజకీయాల్లోకి రావాలి. గుణవంతులను గెలిపిస్తేనే ప్రజలకు మంచి జరుగుతుంది.' అని వెంకయ్యనాయుడు తెలిపారు

# చిన్న చెరువు టూరిస్ట్ రెస్టారెంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 14:
చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి దసరా పండుగ లోపు పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గ్రీన్ కో ప్రతినిధులను సూచించారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ వద్ద గ్రీన్ కో ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే రీతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి దసరా పండుగ లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గ్రీన్ కో ప్రతినిధులను సూచించారు. రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచిన మోటార్ బోట్లు, ఫెడల్ బోట్లను కలెక్టర్ పరిశీలించారు. చిన్న చెరువు రెస్టారెంట్లో జరుగుతున్న పనుల ప్రగతిపై జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణ కలెక్టర్ కు నివేదించారు.



# చంద్రబాబు నాయుడు కేసు నుంచి బయటికి రావాలని ప్రత్యేక పూజలు.

**-టిడిపి నాయకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు. -వైసిపి అరాచకాలను తిప్పి గొడదాం.**

**-వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం.**



ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 14:
తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటకు రావాలని కోరుకుంటూ శనివారం రుద్రవరం సమీపంలోని శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిడిపి పార్టీ నాయకుడు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు మరియు టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా కేసు నుంచి బయటికి రావాలని కలియుగ దేవుడు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. వైసిపి అధికార పార్టీ ఉద్దేశ పూర్వకంగా చంద్రబాబు నాయుడిని జైలు పాలు చేసిందన్నారు.
ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ కి ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. వైసిపి అరాచకాలను తిప్పి గొడదామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు నాయకులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కరువు రైతులను ప్రభుత్వము ఆదుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. మొక్కజొన్న పంట కు గిట్టుబాటు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలా గురుమూర్తి, ఉల్లి వెంకటసుబ్బయ్య, శేఖర్ రెడ్డి, అన్నదాత ఓబులయ్య, గ్రంతి శీను, టిడిపి నాయకులు గోగిశెట్టి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 14:
ఈ నెల 16 సోమవారం నుండి ప్రారంభమయ్యే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ డిఆర్ఓ పుల్లయ్య, ఆర్డీవో శ్రీనివాసులును ఆదేశించారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డు గోడౌన్లో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు నిర్వహించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్లో పరిశీలనకు అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, టి.వి, లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫ్లెక్సీ బ్యానర్ ఏర్పాటు చేయడంతో పాటు బెల్ ఇంజనీర్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర స్టేషనరీ సామాగ్రి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. బిల్డింగ్ చుట్టూరా బారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు మంజూరు చేసిన వ్యక్తులనే లోపలికి అనుమతించాలన్నారు. పరిశీలన గది వెలుపలి ప్రాంతంలో సెల్ఫోన్లు డిపాజిట్ చేసేందుకు కౌంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. మెటల్ డిటెక్టర్ ను ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తిని చెక్ చేసి లోపలికి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పి మహేశ్వరరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ యంత్రాల పరిశీలన పర్యవేక్షించేందుకు సిసి నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 12 మంది బెల్ ఇంజనీర్లు, 50 మంది మున్సిపల్ సచివాలయ సిబ్బంది, 40 మంది రెవెన్యూ సిబ్బందిని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన(%ఖీూజ%)కు వినియోగిస్తున్నట్లు డిఆర్వో కలెక్టర్ కు వివరించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఓటింగ్ యంత్రాల పరిశీలన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులకు జారీచేసిన గుర్తింపు కార్డుదారులను మాత్రమే లోపలికి అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూర్చునేందుకు వీలుగా కౌంటర్లలో కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. వైయస్సార్ సిపి పార్టీ తరపున అనిల్ అమృతరాజు, సిపిఎం ప్రతినిధి పూల నరసింహులు, సిపిఐ తరఫున రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్,తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# అందులకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలి :- జె మరియధాస్.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 14:
తల్లి గర్భంలో నుండి అంధులుగా జన్మించిన అవయవ లోపం గల వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వాలు 6000 రూపాయల పెన్షన్ తగ్గకుండా అందించాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జే మరియ దాస్ డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు అనారోగ్యం బారిన పడి అవయవాలు పనిచేయని సందర్భంలో వైద్యుల సర్టిఫికెట్ ఆధారంగా 5000, 10,000 రూపాయలు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఈ అంధులపై మానవతా దృక్పథంతో దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ జన్మకు ఈ లోకాన్ని చూడలేని అందులకు జీవిత పెన్షన్ ఎంత ఇచ్చిన తక్కువే అని మరియదాస్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో తప్పతాగి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యం పాలై అవయవాలు పనిచేయని వారికి నేటి ప్రభుత్వం వేలాది రూపాయలు పెన్షన్ ఇస్తూ లక్షలాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేస్తున్నదని తెలియ జేశారు. కంటి చూపు లేని అందులను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి వారికి న్యాయబద్ధమైనటువంటి పెన్షన్ అందించి ఆదుకోవాల్సిన అవసరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు



# ఉల్లి తిరుపాల్‌ను పరామర్శించిన గోగిశెట్టి.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 14 :
మండల కేంద్రంలోని బలిజ పేటకు చెందిన ఉల్లి తిరుపాల్ అనారోగ్యంతో బాధపడుతున్నడంతో శనివారం టీడిపి నాయకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు శనివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.
తిరుపాల్ గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతున్నారని, త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యం కుదుట పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లి వెంకటసుబ్బయ్య, తోట శ్రీను, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్ మాటలను తీవ్రంగా కండించిన జనసేన నాయకులు.




ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల అక్టోబర్ 14:
సీఎం జగన్ మోహన్ రెడ్డి నిన్న చేసిన వాక్యలును ఖండిస్తూ ఆళ్లగడ్డ జన సైనికులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు పవన్ కళ్యాణ్ గారి పెళ్లిళ్ల గురించి మాట్లాడడం తప్పితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని తను ఇచ్చిన ఏ హామీని కూడా నెరవేర్చలేదని వారం రోజుల్లో చేస్తానన్నా సిపిఎస్ రద్దు నాలుగు సంవత్సరాలు అవుతున్న పట్టించుకోలేదని మూడు రాజధానిలు కడతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి గారు ఒక రాజధాని కూడా నిర్మించలేదని అలాగే కేంద్రం మెడలు వంచి తెస్తానన్న ప్రత్యేక హోదా ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు వ్యక్తిగతంగా విమర్శించాలంటే జగన్మోహన్ రెడ్డి గారిని చాలానే విమర్శిస్తామని అలాకాకుండా మేము ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తే మా అది నాయకుడిని ఈ విధంగా కించపరిచి మాట్లాడడం సభము కాదని ఆళ్ళగడ్డ నియోజకవర్గ నాయకులు మాబు హుస్సేన్ గారు , పడిగెపాడు శ్రీరాములు , బావికాడి గుర్రప్ప, సజ్జల నాగేంద్ర చిన్న హుస్సేన్ వలి,వరద జగదీష్,ఇమ్రాన్ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు రావాలని ప్రముఖులకు ఆహ్వానం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 14:
మహానంది పుణ్య క్షేత్రంలో ఈ నెల 15 వ తేదీన నిర్వహించే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు నంద్యాల జిల్లా ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్పీ రఘువీర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి రావాలని ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. శనివారం వీరిని కలిసి శేష వస్త్రాలతో సత్కరించి,ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు.



# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం అంశంపై గోడ పత్రిక విడుదల.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 14:

కృష్ణా జలాల పునః పంపిణీ చేస్తూ గజట్ నోటిఫికేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం అంశంపై ఈనెల 18న కడపలో జరుగు రాష్ట్ర ప్రాజెక్టుల సదస్సును జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ జి సోమన్న. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి శ్రీనివాసులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిని పున పంపిణీ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం కలిగించే బిజెపి కుట్రలను తిప్పి కొట్టి, వైసిపి చేతగానితనాన్ని నిరసించాలని పిలుపునిచ్చారు.అంతర్ రాష్ట్ర నది వివాదాల చట్టం 1956 ప్రకారం కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 75శాతం నీటి లభ్యత ఆధారంగా మొత్తం కృష్ణ నీటిలో 2130 టీఎంసీలుగా లెక్క గట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు, మహారాష్ట్రకు 525 టీఎంసీలు, కర్ణాటకకు 734 టీఎంసీలు కేటాయిస్తూ మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు కల్పిస్తూ తీర్పు చెప్పిందన్నారు. మళ్లీ మూడు రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు




ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇదివరకే బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను యధావిధిగా అమలు చేస్తూనే మిగులు జలాలను కూడా 448 టీఎంసీలుగా లెక్కగట్టి మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పర్యావసానం మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరు నగరి, హంద్రీనివా, వెలుగొండ, తెలుగు గంగ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనున్నదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిందన్నారు. ఒకవైపు కేసు విచారణలో ఉండగానే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అడ్డగోలు నిర్ణయాలు చేసి అందలమెక్కాలని చూస్తుందని విమర్శించారు.

రాష్ట్ర జలనీటి ప్రాజెక్టులపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అంశాలపై అక్టోబర్ 18 తేదీ కడపలో జరుగు రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్డాక్టర్ ఎన్ తులసిరెడ్డి. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు ఈశ్వరయ్య. రామచంద్రయ్య. హరినాథ్ రెడ్డి.జగదీష్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొంటారని పై నాయకులు తెలిపారు.

## ఇంద్రకీలాద్రి పై అక్టోబర్ 15 నుంచి దసరా శరన్నవరాత్రి మహోత్సవములు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 14:



విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు అక్టోబర్ 15 నుంచి 24వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు దుర్గగుడి అధికారులు తెలిపారు. 9 రోజుల పాటు వేడుకలు వైభవంగా నిర్వహించాలని వైదిక కమిటీ సభ్యులు నిర్ణయించారు.దుర్గగుడి పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దసరా శరన్నవరాత్రుల ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. దసరా ఏర్పాట్లకు సంబంధించి ఇంజనీరింగ్ వర్క్స్ కు రూ. 2.5 కోట్లు ఖర్చు చేశామన్నారు. పలు దేవాలయాల నుంచి సుమారు 200 మంది ఇతర దేవాలయాల నుంచి సిబ్బందిని తీసుకొచ్చి దసరా నవరాత్రుల సమయంలో వారి సేవలను వినియోగిస్తామని వెల్లడించారు. పది రోజులకు కాంట్రాక్టు పద్ధతిలో కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్నదాన భవనం కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. 2023 అక్టోబర్ 15న ఉత్సవాల తొలిరోజు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమివ్వనున్నారు. 16న గాయత్రీదేవి, 17న అన్నపూర్ణాదేవి, 18న మహాలక్ష్మీదేవి, 19న లలితా త్రిపురసుందరీదేవి, 20న సరస్వతీదేవి, 21న దుర్గాదేవి, 22న మహిషాసురమర్దిని, 23న రాజరాజేశ్వరీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వైదిక కమిటీ సభ్యులు తెలిపారు.

## సీఎం జగన్ కుసవాల్ విసిరిన పురందరేశ్వరి.

మద్యం కంపెనీల యజమానుల పేర్లు ప్రజాక్షేత్రంలో పెట్టగలరా?: పురందేశ్వరి

గతకొన్ని రోజులుగా రాష్ట్రంలో విక్రయిస్తున్న కల్తీ మద్యం విషయంలో బీజేపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. కల్తీ మద్యం తాగి రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలు ప్రాణాలు కోల్పోతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పలుమార్లు మీడియా సమావేశాలు నిర్వహించి ఆధారాలను వెల్లడించారు. తాజాగా మరోసారి మద్యం విక్రయాలపై జాతీయ, క్రిస్టిన్ సంస్థలు చేసినా సర్వేల విషయాలను ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.

ఏపీలో ఏరులై పారుతోన్న మద్యం.. విచారణ జరిపించాలని అమిత్?షాకు పురందేశ్వరి విజ్ఞప్తి"గతకొద్దీ రోజులుగా మద్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న అవినీతిని, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ వస్తున్నాను. ఈ క్రమంలో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా మద్యంపై పలు వివరాలు ఇచ్చారు. అయితే, అవన్నీ నిజాలా..?, కాదా..? అనే విషయాలను నేను వెల్లడిస్తున్నాను. మద్యంపై వైసీపీ మంత్రులు చెప్తున్నవన్నీ పచ్చి అబద్ధాలు. ఎందుకంటే మన రాష్ట్ర మద్యంపై జాతీయ సంస్థ (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే) పరిశోధన చేసి ఓ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో సుమారు 80లక్షల మంది మద్యాన్ని సేవిస్తున్నట్లు తెలిపింది. అంటే 34.5శాతం మంది మద్యాన్ని సేవిస్తున్నారు." అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అనంతరం రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలు నడుపుతున్న యజమానులంతా వైఎస్సార్సీపీ వాళ్లేనని పురందేశ్వరి అన్నారు. ధైర్యం ఉంటే మద్యం కంపెనీల యజమానుల పేర్లన్నీ బయటపెట్టాలని జగన్ ప్రభుత్వానికి ఆమె సవాల్ విసిరారు. మద్యం తయారుచేసినా.. అమ్మినా ఏడేళ్ల జైలుశిక్ష విధించాలని ఆనాడు జగన్ చెప్పిన మాటలను గుర్తు చేసినా పురందేశ్వరి.. ఇప్పుడు మద్యం తయారుచేస్తున్నవారిపై కేసులు పెట్టి, ఏడేళ్ల జైలుశిక్ష వేయించేలా..?, చర్యలు తీసుకుంటారా..? అని హెచ్చరించారు. మద్యం విక్రయంలో ఎందుకు డిజిటల్ పేమెంట్స్‌ను అమలు చేయట్లేదు..? అని ఆమె నిలదీశారు. రోజుకూ ఎంత మద్యం విక్రయిస్తున్నారు..?, ఎంత మద్యం దాచిపెట్టారు..? అనే వివరాలను ఈరోజు సాయంత్రంకల్లా ప్రజల ముందు పెట్టాలని పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అరాచక, కక్ష్యపూరిత రాజకీయం నడుస్తోంది అని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

## నేటి నుంచి శ్రీశైలంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం అక్టోబర్ 14:

శ్రీ శైల క్షేత్రంలో నేటి నుండి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మహోత్సవాలు తొమ్మిది రోజుల పాటు వైభవంగా జరుగుతాయి.ఉత్సవాలు 15వ తేదిన ప్రారంభమై 24న ముగుస్తాయి. ఈ ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి విశేష అర్చనలు, అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు ప్రతి రోజూ నిర్వహిస్తారు. ప్రతిరోజు స్వామి అమ్మవార్ల ఉత్సవం, బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 15వ తేదీన శైలపుత్రి అలంకారంలో అమ్మవారు, భృంగి వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు. 16న బ్రహ్మచారిని అలంకారంలో అమ్మవారు, మయూరి వాహనంపై స్వామి అమ్మవార్లు, 17న చంద్రఘంట అలంకారంలో అమ్మవారు, రావణ వాహనంపై స్వామి అమ్మవార్లు, 18న కుష్మాండ దుర్గా అలంకారంలో అమ్మవారు, కైలాస వాహనంపై స్వామి అమ్మవార్లు, 19న స్కందమాతగా అమ్మవారు, శేష వాహనంపై స్వామి అమ్మవార్లు, 20న కాత్యాయినిగా అమ్మవారు, హంస వాహనంపై పుష్ప పల్లకీ సేవలో స్వామి అమ్మవార్లు దర్శనమిస్తారు. 21న కాలరాత్రి అలంకరణలో అమ్మవారు, గజ వాహనంపై స్వామి అమ్మవార్లు, 22న మహాగౌరీగా అమ్మవారు, నంది వాహనంపై స్వామి అమ్మవార్లు, 23న సిద్ధిధాయనిగా అమ్మవారు, అశ్వ వాహనంపై స్వామి అమ్మవార్లు, 24న భ్రమరాంబ దేవి నిజాలంకరణ, నంది వాహనంపై ఆలయ ఉత్సవం స్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ గ్రామోత్సవంలో అన్ని రకాల



కోలాటం, చెక్కభజన, జానపద నృత్యాలు వంటివి దేవస్థానం ఏర్పాటు చేసింది. ఈ ఉత్సవాలలో స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని భక్తులకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు సూచించారు.

---

# ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 14:

నంద్యాల జిల్లా ఆత్మకూరు పోలీసు స్టేషనులో ఇటీవల నమోదు కాబడిన ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన దొంగతనంకు పాల్పడిన ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్టు..

-నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

అరెస్టు కాబడిన ముద్దాయిల వివరాలు

1. మహమ్మద్ ఇక్రమ్ ఏ హఫీజ్ మహమ్మద్ ఇక్రామ్, వయస్సు: 52 సంవత్సరాలు, %ూ/శీ%: మహమ్మద్ ఇస్లాం, ఇంటి నెంబర్ 91, ముండ్వలా గ్రామము, బిజూనూర్ తాలూకా, ఖిరాతపూర్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం.

2. వసీం, తండ్రి పేరు అక్తర్, వయస్సు 27 సంవత్సరాలు, కిరార్ కేరీ గ్రామం, బిజ్నూరు జిల్లా, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం.

కేసుల వివరాలు

1. ఆత్మకూరు పియస్ %జతీ.చీశీ. 259/2023 బ/o 379 ఖూజ డ ూవష.20(ఎ)(అఅ)(దీ) =/ష 8 (జ) చీణూూ ూజు%-1985. నేరము జరిగినది 07-10-2023 రాత్రి. రీపోర్టింగ్ టైమ్ 08-10-2023 18:30 గంటలకు

నిందుతులను అరెస్టు చేసినది. ఈ రోజు ఉదయం అనగా అక్టోబరు 14 న ఆత్మకూరు పట్టణము శివార్లలో. (కేవలం వారం రోజుల్లో ఈ కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేయడము జరిగినది)

ఫిర్యాదుధారుడు అయిన గొల్ల సంజన్న, వయస్సు 52 సంవత్సరాలు, %ూ/శీ% లేట్ గొల్ల దేవప్ప, ఎర్రబాడు గ్రామము, గోనెగండ్ల మండలము, కర్నూలు జిల్లా అను వ్యక్తి తన గ్రామము నుండి మూడు లారీలు ఉల్లిగడ్డల లోడు తన సొంతం లారీ ఒకటి మిగతా రెండు లారీ లు ఉల్లిగడ్డలు ఇతర రైతుల నుండి కొనుక్కొని వాటిని పశ్చిమ గోదావరి జిల్లా లోని తాడేపల్లి గూడెం మార్కెట్ నందు అమ్మినాడు.

అలా ఉల్లిగడ్డ లు అమ్మగా వచ్చిన నగదు 11 లక్షల రూపాయలను బ్యాగు లో పెట్టుకొని తిరిగి అక్టోబర్ 7 వ తేదీ రాత్రి 09-00 గంటల సమయములో విజయవాడ నుండి అనంతపురంకు పోవు ఇంద్రా బస్సు ఎక్కి కర్నూలు కి వస్తుండగా, అదే బస్సులో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు గుంటూరు బస్టాండ్ లో ఎక్కి, ప్రక్క వరుస సీట్ నందు కూర్చొని ప్రయాణిస్తూ ఫిర్యాదు దారుడు నిద్రపోవు సమయంలో 11 లక్షల రూపాయలను దొంగలించుకొని దోర్నాల నుండి దిగిపోయినారు అని అనుమానంతో పిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయబడి, ఆత్మకూరు సీఐ దర్యాప్తు ప్రారంభించినారు.

రికవరీ కాబడిన సొత్తు వివరాలు

మొత్తం నగదు %=o%:10,77,500/- రూపాయలు

03 కేజీ ల గంజాయి మూడు ప్యాకెట్లు

02 సెల్ ఫోన్లు

కేసు దర్యాప్తు వివరణ

రాబడిన సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు కర్నూలు రేంజ్ డి ఐ జి ఎస్ సెంథిల్ కుమార్ , నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పర్యవేక్షణలో ఆత్మకూర్ డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు మరియు సి ఐ మరియు ఎస్సై ల ఆద్వర్యంలో నిందుతులను ఈ రోజు అనగా శనివారం ఉదయం 09-00 గంటలకు ఆత్మకూరు పట్టణము శివార్లలో అరెస్టు చేసినది. (కేవలం వారం రోజుల్లో ఈ కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేయడము జరిగినది)

నిందితులు వారి ఆదాయం కుటుంబ పోషణకు సరిపోక, త్రాగుడు మరియు గంజాయి సేవించడం అలవాట్ల వల్ల బస్సు ప్రయాణంలో బ్యాగుల నుండి డబ్బులను దొంగలించడం నేర్చుకున్నారు.

నిందుతులు వారి మిత్రులు మోట సలీం, మోట అస్లాము, ఇస్లాం అహ్మదు, హసీనా అహ్మదు, మోహను, అక్లాత అహ్మద్, విక్రమ్ తదితరులతో కలిసి మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో బస్సు ప్రయాణాలలో ప్యాసింజర్ లకి చెందిన లగేజీ బ్యాగుల నుండి, డబ్బులను దొంగలించడం సుమారు 2009 సంవత్సరం నుండి ప్రారంభించినారు.

సదరు దొంగతనాల నుండి వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తూ మరియు జల్సాలు చేస్తూన్నారు.

2009 సం.లో తెలంగాణలోని మెదక్ జిల్లా, రామాయంపేట ప్రాంతంలో బస్సులో ప్యాసింజర్ బ్యాగుల నుండి 2,69,000/- రూపాయలను దొంగలించి అక్కడ




పోలీసులకి దొరికి, అరెస్టు అయి జైలుకు వెళ్ళి, మూడు నెలలు జైలులో ఉండి కేసును ఒప్పుకొని, జైలు శిక్ష అనుభవించి జైలు నుండి విడుదలైనారు.

నిందితులు ఈ యొక్క దొంగతనాలను బస్సులో ఎక్కిన ప్యాసింజర్లు తమ లగేజీని, బస్సు లగేజ్ ర్యాకులో ఉంచి, పదే పదే ఆ లగేజ్ ను గమనిస్తూ ఉండినట్లయితే వారి బ్యాగులను వారు నిద్రలోనికి జారుకున్న తర్వాత నిందితులు లగేజి బ్యాగ్ లో ఉన్న డబ్బులను దొంగతనం చేసి, తరువాత వచ్చే స్టేజి వద్ద దిగి వెళ్లిపోయే వారు.

నిందుతులు దొంగతనము చేసిన తరువత ఒరిస్సా రాష్ట్రం సరిహద్దులలో గంజాయి ని కొని తమ సొంత ప్రాంతానికి తీసుకొని పోయి ఎక్కువ డబ్బులకు అమ్ముకొంటున్నారు.

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, కేవలం వారం రోజుల్లో ఛేదించిన ఆత్మకూరు %జ× వీ%.నాగభూషణ్, నంద్యాల %జజూ జ×o%. రామకృష్ణ, సాదిక్ అలీ, ఆత్మకూరు %ూ×o +%.కృష్ణమూర్తి, %ణ%.వెంకట నారాయణ రెడ్డి, వెలుగోడు %ూ×%.వెంకట ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ బాలకృష్ణ మరియు, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజలకి పోలీసు వారి సూచనలు:

జిల్లాలోని అన్నీ బస్టాప్ ల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

బస్సు ప్రయాణంలో నగదును వెంట తీసుకెళ్ళేటప్పుడు ఇంకొకరిని తమ వెంట తోడుగా తీసుకెళ్లాలి. మరియు నిర్లక్షంగా (నిద్రించడం) వ్యవహరించకుండా అప్రమత్తంగా ఉండాలి.

ప్రయాణాలలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు, ప్రసాదాలు తీసుకోనరాదు.

ఎవరైనా ప్రయాణికులు ఒక ప్రదేశానికి టికెట్టు తీసుకుని, మరొక ప్రదేశంలో బస్సు దిగిపోయేటప్పుడు డ్రైవర్/కండక్టర్ మిగతా ప్రయాణికులను అలర్ట్ చేయాలి.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల సర్వం సిద్ధం.

ఆంధ్ర ప్రగతి తిరుమల అక్టోబర్ 14: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఇప్పటికే సాలకట్ల బ్రహ్మోత్సవాలు పూర్తికాగా.. నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే ఏర్పాట్లు పూర్తిచేసింది. సప్తగిరీశుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్నాయి. ఇప్పటికే గత నెలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలను నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇప్పుడు నవరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సప్తగిరీశుని నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల గిరులు ముస్తాబవుతున్నాయి. నేడు ఉత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం వైభవంగా జరగనుంది. అధిక మాసం కారణంగా సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్వహిస్తోంది. ఇప్పటికే సాలకట్ల బ్రహ్మోత్సవాలను నిర్వహించింది. నవరాత్రి బ్రహ్మోత్సవాలను కూడా విజయవంతం చేయాలని అధికారులు లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తోంది. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఊహించిన స్థాయిలో భక్తులు రాకపోవడంతో దసరా సెలవుల నైపథ్యంలో భారీగా భక్తులు తరలివస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం సిద్దం అయింది. నేడు సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంను అర్చకులు వైభవంగా నిర్వహించనున్నారు. స్వామివారి సేనాదిపతులైన విష్వక్సేనుల వారు ఆలయం నుంచి ప్రదక్షణగా తిరువీధుల్లో ఊరేగుతూ ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం ఆలయంలోని యాగశాలలో అంకురార్పణకు కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పిస్తారు. అనంతరం రేపు రాత్రి 7 గంటలకు పెద్ద శేషవాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమవుతాయి. తొమ్మిది రోజుల పాటు స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాలలో ప్రధానమైన ఘట్టం గరుడ వాహన సేవ 19వ తారీఖున జరగనుంది. బ్రహ్మోత్సవాల ఆఖరి రోజు ఈ నెల 23వ తారీఖున శ్రీవారి పుష్కరిణిలో నిర్వహించే చక్రస్నాన మహోత్సవం జరుగుతుంది.

తిరుమలలో రేపటి నుండి 23వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సంభందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి ధర్మారెడ్డి వెల్లడించారు. అధికమాసం రావడంతో ఈ ఏడాది స్వామివారి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న ఉత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడవాహన సేవ 19వ తేదీ జరగనుందని..అలాగే 20వ తేదీ సాయంత్రం పుష్పకవిమానం, అక్టోబరు 22న స్వర్ణరథం, 23న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈవో తెలిపారు.

దసరా సెలవులు దృష్ట్యా నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, రద్దీకి అనుగుణంగా సామాన్యభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామన్నారు. గరుడవాహనసేవను తిలకించేందుకు ఉదయం నుండి భక్తులు వేచి ఉంటారని, ప్రస్తుతం 7 గంటలకు ప్రారంభించే వాహనసేవను సాయంత్రం 6:30 గంటలకే ప్రారంభించేలా అర్చకులతో సంప్రదింపులు చేస్తామన్నారు.

దేవీ నవరాత్రులు.. తొమ్మిది రోజులు 9 వస్త్రాలు ధరించాలి.. అవేంటో మీకు తెలుసా..?

బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు భక్తులకు కల్పించే అన్ని వెసులుబాటు దర్శనాలు రద్దు చేసినట్లు ప్రకటించారు. గ్యాలరీలలో కూర్చోని వాహనసేవను



తిలకించే భక్తులను అలరించేందుకు 15 రాష్ట్రాల నుండి కళాకారులను పిలిపిస్తున్నామని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు విభాగంతో సమన్వయ పరచుకొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

చంద్రమానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు అధిక మాసం వస్తుందని, అధికమాసం కావడంతో శ్రీవారి ఆలయంలో స్వామివారికి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందనీ ఆలయ ప్రధానోర్చకులు కృష్ణ శేషాచల దీక్షితులు తెలిపారు. అధిక మాసం పురస్కరించుకొని గత నెలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం వైదిక కార్యక్రమాలు ఉండవన్నారు. 19న సాయంత్రం సూర్యాస్తమయిన వెంటనే 6:30 గంటలకు గరుడ సేవ ప్రారంభించడం జరుగుతుందన్నారు. వాహన సేవల్లో మహారథోత్సవం బదులు స్వర్ణ రథం,పుష్పక విమానం సేవలు ఉంటాయని ఆయన అన్నారు.

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు.. సాధారణ ఛార్జీలతోనే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తిరుమల క్షేత్రం.. నేడు అంకురార్పణ

# చంద్రబాబుకు జైల్లో ఏసి ఏర్పాటుకు కోర్టు అనుమతి.

అంతకుముందు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలపై స్పందించారు ఏపీ జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్. శనివారం ఆయన వైద్యులతో కలిసి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటలూ చంద్రబాబుకు జైలు సిబ్బంది అందుబాటులో వుంటున్నారని తెలిపారు. అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని.. ఎవరితో ఎలా నడుచుకోవాలో మాకు తెలుసునని రవికిరణ్ స్పష్టం చేశారు. ప్రోటోకాల్ ప్రకారమే నడుచుకుంటున్నామని.. లోకేష్‌తో దురుసుగా వ్యవహరించలేదని, ములాఖత్ సమయం అయిపోయిందని గుర్తుచేశామన్నారు. చంద్రబాబు హై ప్రొఫైల్ ఖైదీ మాత్రమేనని.. చంద్రబాబు మెడికల్ రిపోర్టులను ఆయన న్యాయవాదులే అడిగారని రవికిరణ్ వెల్లడించారు. మెడికల్ రిపోర్టు ఇవ్వాలని అని తాము చంద్రబాబును అడిగామని ఆయన చెప్పారు. చంద్రబాబు అనుమతితోనే రిపోర్టును ఆయన న్యాయవాదులకు ఇచ్చామని రవికిరణ్ పేర్కొన్నారు. డాక్టర్లు ఇచ్చిన నివేదికను యధాతథంగా చంద్రబాబు లాయర్లకు ఇచ్చామని డీఐజీ పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ఎందుకీ కక్ష.. నా తండ్రికి ఏమైనా జరిగితే జగన్ సర్కార్ దే బాధ్యత – నారా లోకేశ్

తాము ఎవరితోనైనా గౌరవంగానే వ్యవహరిస్తామని డెర్మటాలజిస్ట్ చంద్రబాబును పరీక్షించి కొన్ని రికమండేషన్స్ చేశారని రవికిరణ్ చెప్పారు. చంద్రబాబు కోసం అత్యుత్తమ డాక్టర్ల బృందం అందుబాటులో వుందని.. మా డాక్టర్లు ప్రతీరోజూ మూడుసార్లు చంద్రబాబును పరీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. డాక్టర్లు ఇచ్చిన రిపోర్ట్స్‌ను ఫాలో అవుతున్నామని.. ఈ నివేదికను కోర్టుకు సమర్పిస్తామని డీఐజీ వెల్లడించారు. చంద్రబాబు పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా లేరని, ఆయన కోసం అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని రవికిరణ్ తెలిపారు. జైలులో ఏసీ పెట్టేందుకు ప్రిజన్ రూల్స్ ఒప్పుకోవని.. ప్రత్యేక కేసుగా పరిగణించి కోర్టు ఆదేశిస్తే అప్పుడు పరిశీలిస్తామని డీఐజీ పేర్కొన్నారు.

ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్యంగానే వున్నారని తెలిపారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించామని.. ఐదుగురు వైద్యుల బృందం పరీక్షలు నిర్వహించిందని శివకుమార్ చెప్పారు. చంద్రబాబుతో తాను స్వయంగా మాట్లాడానని.. ఆయనను ఆసుపత్రికి తరలించాల్సిన అవసరం లేదని శివకుమార్ పేర్కొన్నారు. చంద్రబాబుకు స్కిన్ అలర్జీ వుందని.. ఆయన వ్యక్తిగత వైద్యులను సంప్రదించి ట్రీట్‌మెంట్ ఇచ్చామని చెప్పారు.

రిమాండ్‌కు రాకముందు చంద్రబాబుకు ఎలాంటి వ్యాధులు వున్నాయో తమకు తెలియదని శివకుమార్ తెలిపారు. చంద్రబాబు వేసుకుంటున్న మందులను ఆయన మాకు చూపించారని శివకుమార్ పేర్కొన్నారు. చంద్రబాబుకు ఎలాంటి స్టెరాయిడ్స్ ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబును చల్లని ప్రదేశంలో వుంచాలని శివకుమార్ చెప్పారు

# వినూత్న నిరసనకు పిలుపునిచ్చిన టిడిపి.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 14: స్కిల్ స్కాంలో టీడీపీ అగ్రనేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ.. టీడీపీ అగ్రనేత, జనరల్ సెక్రటరీ నారా లోకేష్ రేపు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయించి, న్యాయానికి సంకెళ్లు వేసిన పిచ్చి జగన్ నియంతృత్వ పోకడలు దేశమంతా తెలిసేలా ఆదివారం (15వ తేదీ) రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాలు మధ్యలో చేతులకు తాడు లేదా రిబ్బను, గుడ్డతో నైనా కట్టుకొని నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లని నినదించండన్నారు. ఆ వీడియోలు ఫోటోలు సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి చంద్రబాబు ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 5 నిమిషాల పాటు.. 5 కోట్ల ఆంధ్రులు ఒక్కటిగా.. చంద్రబాబుకి సంఘీభావం తెలుపుతూ.. గుడ్డలతో సంకెళ్లు వేసుకోని ఇళ్లు, వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి పిచ్చి జగన్‌కి చూపించాలని తెలిపారు.

# జివి మాల్ దెబ్బకు హడలెత్తుతున్న వాహనదారులు.

- రోడ్లపైనే వాహనాలు
- ట్రాఫిక్ అస్తవ్యస్తం
- చోద్యం చూస్తున్న పోలీసులు
- కార్పొరేట్ మాలా మజాకా
- పగలు రాత్రి తేడా లేకుండా ప్రతిరోజు ట్రాఫిక్ జామే.
- జీవి మాల్ రోడ్ లో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 14:

నంద్యాల జిల్లా కేంద్రంగా మారిన తర్వాత జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పాలన సాగుతుంది. నంద్యాల జిల్లా ఐఏఎస్, ఐపిఎస్ జిల్లా బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఒక కార్పొరేట్ మాల్ నంద్యాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులను తీవ్రంగా కలిగిస్తోంది. నంద్యాల నడిబొడ్డులోని రాజ్ థియేటర్ సమీపంలో వెలసినజీవి మాల్ ప్రాంతంలో ట్రాఫిక్ ఆస్తవంగా మారిపోయింది. కార్పొరేట్ మాలా మజాకా అన్న స్థాయిలో ప్రజలు ట్రాఫిక్ సుడిగుండంలో చిక్కుకుంటున్నారు. పగలు లాక్ తేడా లేకుండా ఆ ప్రాంతమంతా ట్రాఫిక్ జామ్ గా మారిపోతుంది. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాల్సిన పోలీసు యంత్రాంగంచోద్యం చూడటం వంతుగా మారిపోయింది. సాక్ష్యాత్తు జిల్లా కేంద్రంలో కార్పొరేట్ మాల్ ఎదుట వాహనాలు రోడ్లపైనే నిలిపి వేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కు యాజమాన్యం మాల్ ఎదుట అవకాశం కల్పించినా ప్రజలు రోడ్లపైనే వాహనాలను నిలుపుతున్నారు. జీవి మాల్ ను కేంద్ర బిందువుగా చేసుకొని సమీప ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యాపారస్తులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఒకవైపు రోడ్డుపై వాహనాలు, మరో వైపు తోప్పడు బండ్లు, ఇంకొక వైపు కార్లు నిలుపుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై అందిస్తున్న కథనం ఇది. నంద్యాల జిల్లా కేంద్రంగా మారిన తర్వాత కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపారాలను నంద్యాలలో ఏర్పాటు చేస్తున్నాయి. నంద్యాల పట్టణం రాజ్ ధియేటర్ నుండి టిటిడి రోడ్డుకు వెళ్లే దారిలో అక్టోబర్ 5న జివి మాల్ ను ప్రముఖ సినీ, టెలివిజన్ తార అనసూయ భరద్వాజ్ ప్రారంభించారు. నంద్యాల నడిబొడ్డు ప్రాంతమైన రాజాథియేటర్ సర్కిల్ వద్ద వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోడ్ల కూడలి కావడంతో ట్రాఫిక్ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. జీవి మాల్ ప్రారంభం అయిన తర్వాత ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జివి మాల్లో కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు తమ వాహనాలను రోడ్లపై అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. జివి మాల్ యాజమాన్యం వాహనాల పార్కింగ్కు ఒక స్థలాన్ని ఏర్పాటు చేసినా అక్కడ వాహనాలను నిలిపేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. జివి మాల్ ఎదుటనే నాలుగు చక్రాల వాహనాలతోపాటు ద్విచక్ర వాహనాలను అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. మూడు రోడ్ల కూడలి. కావడంతో అక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు యంత్రాంగం విధులను నిర్వహిస్తుంది. అయితే అక్కడ పోలీసులు విధుల్లో ఉన్నా వాహనాలన్ని రోడ్ల పైనే పార్కింగ్ చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు అందడంతో పార్కింగ్ చేసిన వాహనాలలో కొన్నింటిని పోలీసుస్టేషన్ కు తరలించారు. యదారాజా తథప్రజా అన్న చందంగా వాహనాల పార్కింగ్ రోడ్లపైనే కొనసాగుతుంది. ఆ ప్రాంతం గుండా పోలీసు ఉన్నతాధికారులు తరచూ ప్రయాణిస్తున్నా వాహనాల లను అడ్డదిడ్డంగా రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న ట్రాలీ ట్రాఫిక్ పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం పలు





విమర్శలకు తావిస్తుంది. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతం గుండా ప్రయాణిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు పడతామని గ్రహిస్తున్న ప్రజలు దూరమైన చుట్టూ తిరిగి తమ గమ్యస్థానానికి చేరుకుంటున్నారు. జీవి మాల్ శాశ్వతంగా అక్కడే తమ వ్యాపారాన్ని కొనసాగించనుంది. ఇకనైనా పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన మాదాపూర్ కాంగ్రెస్ నాయకులు

(రాయికోడ్ ౧

అందోల్ ఎంఎల్ఏ చంటి క్రాంతికిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన మాదాపూర్ కాంగ్రెస్ నాయకులు శనివారం వారు చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో రైతులకు పేదలకు కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు నచ్చి బిఆర్ఎస్ లో చేరామని వారు ప్రకటించారు తెలంగాణ సమగ్ర అభివృద్ధి కేసిఆర్ తోనే సాధ్యం అని స్థానిక వ్యక్తిగా అందోల్ ఎంఎల్ఏ చంటి క్రాంతికిరణ్ అందోల్ ఆత్మ గౌరవాన్ని నిలబెడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్న తీరు పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చంటి క్రాంతికిరణ్ నే భారీ మెజారిటీ తో గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలతో పాటు వారు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వారాజ్ పాటిల్,మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పటేల్,సీనియర్ నాయకులు చేవెళ్ల విట్టల్,ప్రధాన కార్యదర్శి శంకర్,మండలబిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సంగప్ప భరోసా





కంగ్టి) బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పరామర్శించి భరోసాను కల్పించారు. శనివారం మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో విలేకరి జలీల్ కుమారుడు ఆకస్మికంగా మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంగప్ప ధైర్యం చెప్పారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. అదే విదంగా కంగ్టి, సుక్కల్ తీర్థ్, చౌకన్ పల్లి, సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో సంగప్ప పర్యటించారు. వాసర్ లో రామ్ పాటిల్ ను సంగప్ప పరామర్శించారు.

రాం పాటిల్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి సంగప్ప ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. పలు గ్రామాలల్లో సుడిగాలి పర్యటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఖేడ్ లో బీజేపీ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంగప్ప సూచించారు. బిజెపి నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు పట్నం మాణిక్యం, సాయిరాం, గోపాల్ రెడ్డి, జనార్దన్, ముప్పిడి సాయిలు, రమేష్, శ్రీకాంత్, సతీష్, సగనాకర్ తదితరులు పాల్గొన్నారు.